క్లుప్తంగా

నేడు బహిరంగ సభ

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్ సీపీ ముగింపు ప్రచారసభను శనివారం నిర్వహించనున్నారు. స్థానిక సంతపేట దాటి కాణిపాకం వెళ్లే మార్గంలో జంక్షన్ వద్ద సభ ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి కోరారు.

అనంతపురం డీఐజీతో ఎస్పీ భేటీ

చిత్తూరు అర్బన్: అనంతపురం రేంజ్ డీఐజీగా చేపట్టిన షేముషీ బాజపాయి శుక్రవారం చిత్తూరు నగరంలోని పోలీసుల అతిథి గృహంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు భేటీ అయ్యారు. ఎన్నికలకు సంబంధించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, శాంతి భద్రతల పర్యవేక్షణ తదితర అంశాలపై చర్చించారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటివద్దే మెరుగైన వైద్యం



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ అనూష

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని బొమ్మసముద్రం డాక్టర్ అనూష అన్నారు. మండలంలోని చీలాపల్లెలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఇంటివద్ద మంచాన పడ్డ రోగుల వద్దకు వెళ్లి వారికి కావాల్సిన వైద్యసేవలను అందజేశారు. గర్భిణులు, బాలింతలకు వైద్యసేవలు అందించి పౌష్టికాహారం తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శిరీష, ఉమామహేశ్వరి, సుప్రియ, సుధా, మల్లిక పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

తవణంపల్లె: గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తవణంపల్లె మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం దిగువ తడకర, ఉప్పాంక గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. దిగువ తడకరలో డాక్టర్ ప్రియాంక, ఉప్పాంకలో డాక్టర్ మోహన్‌వేలు రోగులకు వైద్యపరీక్షలు నిర్వ హించారు. ఈసందర్భంగా అవసరమైన వారికి మందులు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాల అభిషేకం



అలంకారంలో అమ్మవారు

చౌడేపల్లె : బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తిశ్రద్ధలతో రాహుకాల అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువనే ఆలయాన్ని అర్చకులు శుద్ధి చేశారు. మూలమూర్తికి రాహుకాల సమయంలో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సుమారు 3వేల మంది భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు.

దరఖాస్తు చేసుకోండి

పుంగనూరు: పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మేరి మార్గెట్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇంగ్లిష్ మీడియంలో 3వ తరగతికి 40 సీట్లకుగాను ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు 1 కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్లను ఎస్టీలకు ఇవ్వనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 9177216561 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పల్లె ముంగిట కార్పొరేట్ వైద్యం

బంగారుపాళెం: గ్రామాలకు కార్పొరేట్ వైద్యసేవలను తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ వైద్య సలహాదారు ఎస్ఆర్ఐ డాక్టర్ వాసుదేవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగనన్న విద్య, వైద్యరంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అండగా నిలిచి మెరుగైన వైద్యసేవలు అందించారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగడానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని కోరారు.

మారెమ్మకు ప్రత్యేక అలంకరణ

పుంగనూరు: పట్టణంలోని విరూపాక్షి మారెమ్మకు శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా నవధాన్యాలతో అలంకరించి, పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారికి చలిపిండి, నెయ్యిదీపాలు వెలిగించారు. నిమ్మకాయలు, వేపాకు, గుమ్మడికాయలు పెట్టి పూజలు చేశారు.

‘పచ్చ’ కమిటీ నేతల గూండాగిరికి ఓటేస్తారా?

- అప్పట్లో జన్మభూమి కమిటీల అరాచకాలతో అల్లాడిపోయిన జనం
- టీడీపీ హయాంలో లంచం వసూలు చేసిన తమ్ముళ్లు
- ఇపుడు సూపర్‌సిక్స్ పేరిట మళ్లీ వంచనకు సిద్ధం
- టీడీపీకి అధికారం ఇస్తే.. మళ్లీ అవే జన్మభూమి కమిటీల దందా..!



జన్మభూమి కార్యక్రమానికి అర్జీలు ఇవ్వడానికి వచ్చిన జనం (ఫైల్)

గత టీడీపీ హయాంలో రేషన్ కార్డు కావాలన్నా.. సర్టిఫికెట్ తీసుకోవాలన్నా.. పక్కా ఇంటికి దరఖాస్తు చేసుకోవాలన్నా.. ఆఖరికి బ్యాంకు నుంచి రుణం పొందాలన్నా ముందుగా జన్మభూమి కమిటీల ముందు చేతులు కట్టుకుని నిల్చోవాలి. పచ్చ కమిటీ నేతలకు లంచం ఇచ్చి, వారిని ప్రసన్నం చేసుకోవాల్సిందే. ఆ ఊర్లో పింఛనుదారుడు మరణిస్తేనే కొత్త పింఛను మంజూరు చేయడానికి ఈ జన్మభూమి కమిటీలు అనుమతి ఇచ్చేవి. ఎందుకంటే టీడీపీ అధికారంలోకి రాగానే ‘పచ్చ’ నేతలు చెప్పిందే చట్టం.. చేసిందే న్యాయం అన్నట్లుగా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసింది. కమిటీలో ఉన్న టీడీపీ సభ్యులు చెబితేనే సంక్షేమ పథకాలు ఇవ్వాలనే చట్టం తీసుకొచ్చింది. అలాంటి దుర్మార్గపు పాలనతో విసిగిపోయిన ప్రజలు 2019లో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పట్టం కట్టారు. అప్పటి నుంచి నేటి వరకు అన్ని పథకాలు గుమ్మం వద్దకే వస్తున్నాయి. అయితే మళ్లీ ఇప్పుడు బూటకపు హామీల మేనిఫెస్టోను సూపర్‌సిక్స్ పేరుతో 0నమ్మించి మరోసారి మోసం చేసిందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడు. పొరపాటున చంద్రబాబును నమ్మితే జన్మభూమి కమిటీల గూండాగిరికి బలైపోయినట్లే. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాలపై బాధితులు ఏం చెబుతున్నారో చూద్దాం.

–చిత్తూరు అర్బన్/గుడిపాల/చిత్తూరు కార్పొరేషన్/కాణిపాకం

ఇంటి స్థలం ఇవ్వలేదు



టీడీపీ హయాంలో ఇంటి స్థలం కోసం ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా జన్మభూమి కమిటీల వారు సంతకాలు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేశారు. వాళ్ల ఇంటికి సానా సార్లు పోయినాము. మళ్లీ రా.. ఇంకోసారి రాపో అని తిప్పించుకున్నారు. విసిగిపోయి ఎందుకిట్లా చేస్తా ఉండారు అని గట్టిగా అడిగినా. ‘మీరు తెలుగుదేశం పార్టీ వాళ్లు కాదు. జగన్ పార్టీ, మీకు ఏమీ ఇవ్వడానికి కుదరదు’ అని చెప్పారు. మనసు సానా బాధగా అనిపించింది. దేవుడు దయతో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఇంటి పట్టా ఇవ్వడంతో పాటు ఇల్లు కూడా నిర్మించుకున్నాం. –భాగ్యరాజ్, తుమ్మలవారిపల్లె, గుడిపాల

దివ్యాంగ పింఛను తీసేశారు



తెలుగుదేశం పార్టీ వారు అధికారంలోకి వచ్చిన తరువాత జన్మభూమి కమిటీ వారు నాకు వస్తున్న దివ్యాంగ పింఛన్‌ను తీసేశారు. ఎంపీడీవో ఆఫీసు చుట్టు చెప్పులరిగేలా తిరిగాను. విధిలేక నేరుగా కలెక్టర్‌కు చెప్పాను. ఆయన వెంటనే పింఛన్ ఇవ్వాలని అధికారులకు చెప్పారు. కానీ జన్మభూమి కమిటీలు మాత్రం ఇవ్వలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే పింఛన్ రూ.3వేలు మంజూరైంది. ఇప్పుడేమో చంద్రబాబు దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తామని హామీలు ఇస్తున్నాడు. దీన్ని ఎవరైనా నమ్ముతారా, గతంలో అబద్ధపు హామీలు నమ్మి మోసపోయాం. –రాజమ్మ, నంగమంగళం, గుడిపాల

లోన్‌కూ అడ్డుపడ్డారు



మాకళ్ల ఎదుటే టీడీపీ నాయకులు కుట్రలు చేశారు. నాకు టైలరింగ్ షాప్ ఉంది. దీనికి లోన్ ఇస్తారని, బ్యాంకు ద్వారా రూ.50వేలు, ప్రభుత్వం సబ్సిడీ రూ.50వేలు వస్తుందని చెప్పారు. ఎంపీడీవోకు అన్ని కాయితాలు అందచేసి, లోన్ కోసం పెట్టుకున్నాను. అన్నీ అర్హతలున్నా కూడా జన్మభూమి కమిటీ నాయకులు అనుమతి ఇవ్వలేదు. నన్ను నానా ఇబ్బందులకు గురిచేశారు. సంఘమిత్రగా పనిచేసిన నన్ను, రాజకీయ పార్టీ ముద్ర వేసి, ఆ ఉద్యోగం కూడా పీకించేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే నాకు ఏటా రూ.10వేలు బ్యాంకులో వేసేస్తోంది. –నాగరాజు, దాయంవారిపల్లె, గుడిపాల

పింఛనుపై ఆశలు వదిలేశా



టీడీపీ పాలనలో ఒంటరి మహిళ పింఛన్ కోసం మీ సేవలో దరఖాస్తు చేశాను. గత పాలనలో అర్హత ఉన్నా పథకం అందాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సు ఉండాలి. వారి కాళ్లావేళ్లా పడినా పట్టించుకోలేదు. ఇక ఆశలు వదిలేశా. జగనన్న ప్రభుత్వం వచ్చాక వలంటీర్లకు సమస్య చెబితే ఇంటి వద్దనే దరఖాస్తు చేయించారు. ప్రతి నెలా రూ.3 వేలు పింఛన్ సొమ్ము ఇంటికి తెచ్చి ఇచ్చారు. వీటితో పాటు ఆసరా, చేదోడు, అమ్మఒడి పథకాలు వచ్చాయి. జన్మభూమి కమిటీలను తలచుకుంటేనే భయంవేస్తోంది. జగనన్న రుణం తీర్చుకునే సమయం వచ్చింది. –శైలజ, సంతపేట, చిత్తూరు

ప్రదక్షిణలు చేసినా ఫలితం లేదు



నాకు కళ్లు సరిగా కనిపించవు. ఏదో చిన్నా చితకా పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల పింఛన్, ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేశాను. మా వీధిలో జన్మభూమి సభ పెడితే ఎన్నోసార్లు విన్నవించాను. ఆ పని అయిపోతుందని చుట్టూ తిప్పించుకున్నారు. కానీ ఏమీ చేయలేదు. మండల కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ఇక పథకాలు రావనుకున్నా. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే పింఛన్, ఇంటి స్థలం ఇచ్చారు. మా పిల్లలకు అమ్మఒడి వస్తోంది. టీడీపీ మేనిఫెస్టో బూటకమని అందరికీ తెలుసు. –రమేష్, జెండామానువీధి, చిత్తూరు

ఆ కమిటీల పేరే ఎత్తొద్దు



ఇల్లు కావాలంటే జన్మభూమి కమిటీల దగ్గర చేయి కట్టుకుని నిలబడాలి. ప్రమాణాలు చేయాలి. వాళ్లు చెప్పిన పనులు చేయాలి. అప్పట్లో ఇలా ఇబ్బంది పెట్టారు. ప్రతిసారి జన్మభూమి సభల్లో అర్జీలు ఇవ్వాలి. వాటినేం చేస్తారో కూడా తెలియదు. ప్రభుత్వ పథకాలు రావాలంటే నానా అవస్థలు పడ్డాం. మా కొడుకులకు రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదు. రకరకాల అవస్థలు పడ్డాం. జగనన్న ప్రభుత్వం వచ్చాకనే మాకు రేషన్‌కార్డు వచ్చింది. ఇల్లు కట్టుకున్నాం. మళ్లీ టీడీపీ వస్తే సామాన్యులు నరకం చూడాల్సిందే. ఆ కమిటీ పేరే మాదగ్గర ఎత్తొద్దు. ఆ బాధలు మాకొద్దు. –ఆపిల్, చిత్తూరు

అనుమానాలుంటే తెలియజేయండి

- బాధ్యతగా విధులు నిర్వర్తించాలి
- సమావేశంలో చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడి



మాట్లాడుతున్న ఆర్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్: నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయని తెలిస్తే వివరాలు తెలియజేయాలని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రాజకీయపార్టీలు, అభ్యర్థుల వల్ల ఏమైనా ఇబ్బందులు కలుగుతాయని అనుమానాలు ఉంటే తెలియజేయాలన్నారు. అల్లర్లు జరిగే పోలింగ్ కేంద్రాలపై అనుమానాలున్నట్లైతే తెలియజేస్తే వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకే ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. ఆ తర్వాత ఎలాంటి ప్రచారం చేసుకునేందుకు వీల్లేదని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్‌ను అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ నెల 13న పోలింగ్ కేంద్రంలో అవసరమైన పార్టీల ఏజెంట్లు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో అందరికీ స్థలం సరిపోదు కాబట్టి మిగిలిన వారు పోలింగ్ కేంద్రం బయట ఉండవచ్చని చెప్పారు. పోలింగ్ కేంద్రం 100 మీటర్ల పరిధిలో ఓటర్లు తప్ప మిగిలిన వారెవ్వరూ ఉండకూడదని, 200 మీటర్ల తర్వాతనే రాజకీయపార్టీల నేతలు ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలిగినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయపార్టీల నాయకులు సహకరించాలన్నారు.

యాప్‌లో వివరాలు తెలపాలి

పోలింగ్ రోజున సెక్టోరల్ ఆఫీసర్లు తప్పనిసరిగా పోల్ మేనేజ్‌మెంట్ యాప్‌లో ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపించాలని ఆర్‌ఓ శ్రీనివాసులు అన్నారు. సెక్టోరల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెక్టోరల్ అధికారుల విధులు ఎంతో కీలకమని బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో చేయాల్సిన పనులు చాలా కీలకమని చెప్పారు. 12న ఉదయం 7 గంటలకు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసే ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రానికి తప్పనిసరిగా చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. 13వ తేదీ ఉదయం 5.30 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్ నిర్వహించి 50 ఓట్లు వేయించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే సెక్టోరల్ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏఆర్‌ఓలు అరుణ, శ్రీనివాసులురెడ్డి, డీటీలు హిమగిరి, ధనంజయులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులు మూసివేయండి



మాట్లాడుతున్న చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్యం షాపులు మూసివేయించాలని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడించారు. కలెక్టరేట్‌లో నోడల్ ఆఫీసర్స్, ఎక్సైజ్ శాఖ, పలు శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. అనుమతులు పొందిన ప్రచార వాహనాలను తనిఖీ చేయాలన్నారు. ఆ వాహనాల్లో నగదు, మద్యం అక్రమంగా రవాణా అయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 113 మద్యం దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు. శనివారం సాయంత్రం నుంచి ఈ నిబంధన అమలులో ఉంటుందని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల చెక్‌పోస్టుల్లో 24 గంటల నిఘా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు పోలీసులు, సమస్యాత్మక కేంద్రాల వద్ద పోలీసులతో పాటు ఐదుగురు సెంట్రల్ పోలీసు ఫోర్స్ ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఏఆర్‌ఓలు అరుణ, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీలు కావాలా..? వలంటీర్లు కావాలా?

- 40 ఏళ్లలో చంద్రబాబు ఇచ్చిన పథకం ఒక్కటైనా ఉందా
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి



వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులతో కలిసి పాదయాత్రగా వెళ్తున్న విజయానందరెడ్డి



ఫ్యాన్‌కు ఓటువేయాలంటున్న ఎంజీఆర్ వేషధారణలోని వ్యక్తి

చిత్తూరు కార్పొరేషన్: చంద్రబాబుకు ఓటేస్తే ప్రజలను పీడించుకు తినే జన్మభూమి కమిటీలు వస్తాయి.. జగనన్నకు ఓటేస్తే గడప వద్దకు సంక్షేమ పథకాలు అందించే వలంటీర్లు వస్తారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి స్పష్టం చేశారు. నగరంలో శుక్రవారం స్థానిక డీఐరోడ్డు నుంచి వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు కాశీనాయకర్, కన్నన్, దీపక్‌ల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. డీఐరోడ్డు, పొనియమ్మన్‌గుడివీధి, హైరోడ్డు, పాతకోర్టు డౌన్‌ల మీదుగా ర్యాలీ సాగింది. తొలుత ఎంజీఆర్ వేషధారణ వ్యక్తి వైఎస్సార్ కాంగ్రెస్ రంగుల దుస్తులు ధరించి, ఫ్యాన్ చేత పట్టుకుని ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. యాత్రలో యువత పలు గీతాలకు నృత్యాలు చేశారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలను మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం తప్ప ఏ ఒక్క పథకమైనా అందరికీ ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రజలందరూ చంద్రబాబు గతంలో చేసిన మోసాలను గుర్తుంచుకోవాలని చెప్పారు. ఓటర్లందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సుపరిపాలన అందిస్తున్న జగనన్న రుణం తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు, నాయకులు రావూరి ఈశ్వర్‌రావు, శశి, గణేష్, హరిణిరెడ్డి, కుమార్, పిచ్చాండి, కెప్టెన్‌శివ, అప్పాజి, మండీ ప్రభ, కన్న, అన్నామల్లై, హరీ, తుమ్మింద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటు వేయండి

నగరంలోని మురకంబట్టులో పార్టీ బీసీ నాయకులు రావూరి ఈశ్వర్‌రావు, సంతపేటలో కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అందరికీ సంక్షేమం మళ్లీ అందాలంటే జగనన్నను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాలకు మేలు జరగాలంటే వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలో రావాలన్నారు. నిత్యం ప్రజాసమస్యలను తెలుసుకొని పరిష్కారించే వారిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నవీన్, సహదేవన్, నాయకులు శరవణ, శివ, వేలు, కవిత, గణేష్ పాల్గొన్నారు.



సంతపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు





మాట్లాడుతున్న రావూరిఈశ్వర్‌రావు, గుడిపాల: రామభద్రాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు









జెండాలు జత కట్టడమే మీ అజెండా... పాటకు నృత్యం చేస్తున్న యువత, గుడిపాల: మొగరాళ్లపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం, చీలాపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం, వసంతాపురం పంచాయతీలో ఓట్లడుగుతున్న నాయకులు

టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన అనుచరులు కుప్పంలో 35 ఏళ్లపాటు విరామం లేకుండా విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. చిన్నాచితకా పనుల్లోనూ తమ్ముళ్లు చేతివాటం చూపారు. ప్రభుత్వ, అటవీ భూములను ఆక్రమించుకున్నారు. చెరువుల్లో మట్టి, ఇసుక, గ్రానైట్‌ను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. పరిశ్రమల స్థాపనకు వచ్చే వారి నుంచి వాటాల వరకూ సర్వం ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. కుప్పానికి కృష్ణా జలాలు తీసుకొస్తానని చెప్పి కుప్పం బ్రాంచ్ కెనాల్ పేరుతో బినామీల ద్వారా రూ.కోట్లు స్వాహా చేశారు. - సాక్షి, తిరుపతి

హాంఫట్ నారా!

కుప్పం బకాసురా!



- బినామీల పేరుతో బాబు అవినీతి అక్రమాలు
- కుప్పం బ్రాంచ్ కెనాల పనుల్లో రూ.కోట్లు స్వాహా
- రూ.500 కోట్ల విలువైన మఠం భూములను మింగిన తమ్ముళ్లు
- ఇసుక, మట్టి, భూములు, క్వారీలు, ప్రభుత్వ ఆస్తులన్నీ హాంఫట్
- తమిళనాడు బియ్యం స్మగ్లింగ్‌తోనూ లక్షల లూటీ
- బాబు అనుచరుడికి టూరిజం హోటల్ ధారాదత్తం
- కుప్పంలో 35 ఏళ్ల పాటు అడ్డగోలుగా సాగిన దోపిడీ పర్వం



అక్రమంగా ఇసుక మట్టి తవ్వకాలు(ఫైల్)

చంద్రగిరి మండలం నారావారిపల్లెకు చెందిన నారా చంద్రబాబు నాయుడు 1978లో సొంత నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983లో ఓటమి పాలయ్యారు. తర్వాత వెనుకబడిన ప్రాంతమైన కుప్పానికి వలస వచ్చారు. వారు ఆయనను వరుసగా గెలిపిస్తూ వచ్చారు. ఆయన 14 ఏళ్లు సీఎంగా పనిచేశారు. మరో ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నారు. తనకు రాజకీయ భిక్షపెట్టిన కుప్పం ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా అందిన కాడికి దోచుకున్నారు.

మఠం భూములు మింగేశారు

కుప్పం మండలం పెద్దబంగానత్తం రెవెన్యూలో కుప్పం- పచ్చూరు రోడ్డుకు ఆనుకుని సుమారు వంద ఎకరాల శృంగేరి మఠం భూములు ఉన్నాయి. ఇక్కడ ఎకరా సుమారు రూ.50 లక్షలు ఉంటుంది. వీటిపై కన్నేసిన టీడీపీ నేతలు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిరాజ్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి బీసీ నాగరాజు, మరో ఎనిమిది మంది పక్కాగా సొంతం చేసుకున్నారు. అప్పటి తహసీల్దార్‌ని పావుగా ఉపయోగించుకున్నారు. అయితే ఆన్‌లైన్‌లో పేర్లు మార్చారనే ఆరోపణలపై ఆ తహసీల్దార్‌పై కేసు నమోదైంది.

ఇంటి స్థలాల పేరుతో టోపీ

గుడుపల్లె రాళ్లగంగమాంబ ఆలయం చుట్టూ పశువుల మేతబీడు పోరంబోకు భూమి ఉంది. దీన్ని కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న చంద్రశేఖర్ ఎన్టీఆర్ గృహకల్ప కింద పక్కాగృహాలు నిర్మించేందుకు ప్రభుత్వ నిధులతో భూమిని అభివృద్ధి చేశారు. ఇందులో ప్లాట్లు ఇస్తామని, ఎన్టీఆర్ గృహకల్ప కింద హౌసింగ్ కాలనీలు నిర్మిస్తామని లబ్ధిదారుల నుంచి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారనే ఆరోపణలున్నాయి.

సత్యేంద్రుని లీలలెన్నో ..!

కుప్పం వ్యవసాయ మార్కెట్ పేరుతో టీడీపీ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి జేబులు నింపుకున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు వస్తుందని తెలిసి ముందుగా సత్యేంద్రశేఖర్ స్థానికులను భూములు రిజిస్ట్రేషన్ కావని భయభ్రాంతులకు గురిచేశారు. ఆ తరువాత అందులో ప్లాట్లు వేసి ఒక ప్లాటు రూ.20 లక్షల చొప్పున అమ్మి సొమ్ము చేసుకున్నారు. కుప్పం పీహెచ్‌సీ సమీపంలో కాలువ పోరంబోకు భూమిలో ప్లాట్లు వేసి రూ.2.50కోట్లు ఆర్జించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

బియ్యం స్మగ్లింగ్‌తో సిరులు:

తమిళనాడు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. రామకుప్పం ఎంపీపీ హేమలత, ఆంజనేయరెడ్డి బావమరిది బగలనత్తం కేశవరెడ్డి తమిళనాడులో కేజీ బియ్యం రూ.8లకు కొనుగోలు చేసి కర్ణాటకలో రూ.25 వరకు విక్రయిస్తున్నారు. తమిళనాడు బియ్యాన్ని ఆరిమానుపెంట అడవిలో నిల్వ చేసి రాత్రుల్లో తరలిస్తున్నారు.



పట్టాలు ఇప్పిస్తామని వసూలు చేసిన పశువుల మేతబీడు భూమి ఇదే

కుప్పం బ్రాంచ్ కెనాల్ అంచనా వ్యయం పెంచి.. బినామీలకు కట్టబెట్టి

రాష్ట్ర విభజన తరువాత సీఎం అయిన చంద్రబాబు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల పేరుతో రూ.కోట్లు స్వాహా చేశారు. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలంలోని అప్పినపల్లె చెరువు నుంచి కుప్పంలోని పరమసముద్రం చెరువు వరకు 123.641 కి.మీ కాలువ పనులు, మూడు ఎత్తిపోతల పథకాలు, మధ్యలో కాంక్రీటు నిర్మాణాలు పూర్తి చేయడం కోసం 2015లో రూ.413 కోట్లతో టెండర్లు పిలిచారు. తర్వాత 4 శాతం ఎక్సెస్‌తో రూ.430.26 కోట్లకు హెచ్‌ఈఎస్-ఆర్‌కే-కోయా జాయింట్ వెంచర్‌కు పనులు కట్టబెట్టారు. ఈ పనులకు రూ.203.11 కోట్లు, పంప్‌హౌస్‌ల నిర్మాణం, మోటార్లు, ప్రెజర్‌మైన్లు, విద్యుత్ సరఫరాకు మరో రూ.90 కోట్లు ఖర్చు అవుతుందని 2015లో ఇరిగేషన్ శాఖ అధికారులు అంచనాలు రూపొందించినట్లు చెబుతున్నారు. నాటి సీఎం చంద్రబాబు ఒత్తిడితో పనుల అంచనా వ్యయం కంటే అదనంగా రూ.227.15 కోట్లు పెంచినట్లు సమాచారం. అందులో తన ముఖ్య అనుచరుడు సీఎం రమేష్‌కు 50 శాతం పనులు అప్పగించారు. మట్టి తవ్వకం పనులను సబ్ కాంట్రాక్టర్‌కు ఇచ్చి క్యూబిక్ మీటర్‌కు రూ.40 చొప్పున లబ్ధి పొందారు. మట్టి పనులు చేశామని రూ.160 కోట్లు అదనంగా చెల్లించాలన్న ప్రతిపాదనను స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ తిరస్కరించింది. కాంక్రీటు నిర్మాణాలకు మాత్రమే అదనంగా రూ.122.75 కోట్లు మంజూరు చేస్తూ 2018 సెప్టెంబర్ 7న జీఓ నెం.626 జారీ చేసింది. అలాగే కాలువ గట్లమీద మట్టి పనులు చేసినట్టు చూపించి 2019 జనవరి 28న జీఓ 68 జారీచేసి మరో రూ.21.95 కోట్లు అదనంగా మంజూరు చేసి కాంట్రాక్టు సంస్థకు రూ.144.7 కోట్లు దోచిపెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో నంబర్ 32 తీసుకొచ్చింది. దీనితో కుప్పం కాలువ పని విలువ రూ.574.96 కోట్లకు పెంచి దోచుకుతిన్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కుప్పంలో బాబు బినామీల అవినీతి బాగోతం చిట్టా..

ఎమ్మెల్సీ బావమరిది ఆక్రమించుకున్న భూములు **87.37** ఎకరాలు (రూ.5 కోట్లు)
పున్నమి హోటల్ విలువ రూ.**20** కోట్లపైనే
వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సత్యేంద్రశేఖర్ : రూ.**7.50** కోట్లు
అక్రమ రోడ్ల విలువ రూ.**7** కోట్లు
కుప్పం బ్రాంచ్ కెనాల్ అవినీతి కాకుండా మొత్తం **540** కోట్లకు పైగా

ఎమ్మెల్సీ బావమరిది డీకేటీ ఎస్టేట్...



ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు బావమరిదికి కట్టబెట్టిన ప్రభుత్వ భూమి

సీఎం చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా చెప్పుకుంటున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు బావమరిది కొడితిపల్లి సోమశేఖర్, ఆయన భార్య విద్య పేరుతో శాంతిపురం మండలంలో ఓ భారీ ఎస్టేటును సిద్ధం చేసుకున్నారు. కర్ణాటక సరిహద్దులోని నీలిరిగిపల్లె వద్ద 11 పెద్దూరు రెవెన్యూలో 24.85 ఎకరాల పట్టా భూమిని వీరు కొనుగోలు చేశారు. దీని పక్కనే ఉన్న 63 ఎకరాల పోరంబోకు, 24.37 ఎకరాల అసైన్డ్ భూములను కలిపేసుకున్నారు. ఈ భూముల విలువ రూ.4.37 కోట్లు ఉంటుందని అంచనా.

కర్ణాటకకు ఇసుక



శాంతిపురం మండలంలోని సోగడబల్ల చెరువు అక్రమ ఇసుక రవాణాతో కనుమరుగైంది. శాంతిపురం మండలానికి చెందిన టీడీపీ నేతలకు ఇసుక అక్రమ రవాణా ప్రధాన ఆదాయ వనరుగా మారింది. పగటి పూట చెరువులో జేసీబీలతో తవ్వకాలు చేపట్టడం, రాత్రి వేళల్లో కోలారు మీదుగా బెంగళూరు తరలించడం చేస్తున్నారు. టిప్పర్ ఇసుక రూ.30 వేల నుంచి రూ.45 వేల వరకు విక్రయిస్తున్నారు. కుప్పం మండలంలోని వీరప్పనాయుని చెరువు నుంచి తమిళనాడు, కేరళల్లో పెంకుల తయారీకి అవసరమైన బంక మట్టిని కూడా తమ్ముళ్లు అమ్ముకున్నారు.

పున్నమి నాగు



బాబు అనుచరులకు పున్నమి టూరిజం హోటల్

కుప్పం సమీపంలోని తంబిగానిపల్లె పంచాయతీలో పున్నమి టూరిజం హోటల్‌ను ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. ఈ హోటల్‌పై బీసీ నాగరాజు కన్నేశారు. ఈ క్రమంలోనే నష్టాల్లో ఉన్న టూరిజం హోటళ్లను ప్రైవేటు వారికి అప్పగించాలని ప్రభుత్వం 2017లో తీసుకున్న నిర్ణయం అతనికి కలిసొచ్చింది. హోటల్‌ను 33 ఏళ్ల లీజుకు తీసుకున్నారు. ప్రస్తుతం పున్నమి హోటల్ విలువ రూ.20 కోట్లపైనే ఉంటుంది. తన కాలేజీలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు పచ్చజండా ఊపారు. దీంతో పున్నమి హోటల్‌లో పనిచేస్తున్న 40 స్థానికుల కుటుంబాలను రోడ్డుపైకి నెట్టారు.

రాజ్‌కుమార్ రౌడీ దర్బార్



జెడ్పీటీసీ రాజ్‌కుమార్ ఏర్పాటు చేసుకున్న శేఖర్ నగర్

విపక్ష నాయకులపై భౌతిక దాడులతో ప్రతిష్ట పెంచుకున్న కుప్పం జెడ్పీటీసీ రాజ్‌కుమార్ తన నివాసానికి వెళ్లేందుకు రూ.20 లక్షల ప్రభుత్వ నిధులతో సిమెంట్ రోడ్డు వేసుకున్నారు. ఆ ప్రాంతానికి శేఖర్‌నగర్‌గా పేరు పెట్టుకున్నాడు. ప్రభుత్వ నిధులతో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసుకుని 24 గంటల కరెంట్‌ని దర్జాగా వాడుకుంటున్నారు. తన గాడ్ ఫాదర్ రెస్కో చైర్మన్ పీఎస్ మునిరత్నం అండతోనే ఈ వ్యవహారం సాగిందనే విమర్శలున్నాయి. అదేవిధంగా తమ అనుచరుల భూముల విలువ పెంచుకునేందుకు ప్రభుత్వ నిధులు రూ.కోట్లతో రోడ్లు వేసుకున్నారు. చంద్రబాబు సన్నిహితులైన శ్వేత దీప గ్యాస్ ఏజెన్సీ అధినేత చంద్రశేఖర్ ఉర్లవోబనపల్లె సమీపంలోని అటవీ ప్రాంతంలో 9 ఎకరాల భూముల వద్దకు వెళ్లేందుకు రూ.7 కోట్లతో రోడ్డు వేసుకున్నారు. మనోహర్ అనుచరుడు, ఆస్పత్రి చైర్మన్ సుధీర్, మరో ఇద్దరు కలిసి పట్టణ సమీపంలో 12 ఎకరాల భూములు కొనుగోలు చేసి వాటి విలువను పెంచుకునేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పట్టణంలోని శాంతినగర్ నుంచి గుడుపల్లె రోడ్డు వరకు రూ.3 కోట్లతో తారురోడ్డును నిర్మించేందుకు జోరుగా ఏర్పాట్లు సాగుతున్నాయి.

నేనే ఎమ్మెల్యే అయితే..


నిరుద్యోగ నిర్మూలనకు ప్రాధాన్యత



- ఇంటింటికీ కొళాయి నీరు
- జాతీయ రహదారికి అనుసంధానం
- హెచ్ఎన్ఎస్ కాలువ విస్తరణ
- మంత్రి పెద్దిరెడ్డి లక్ష్యం

పుంగనూరు : 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటుతో చేపట్టామని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇప్పటికే పుంగనూరు మండలంలోని ఆరడిగుంటను పారిశ్రామిక జోన్‌గా చేశామని, శ్రీకాళహస్తికి చెందిన ఫెరా ఆలాయి పైపుల ఫ్యాక్టరీ పనులు చురుగ్గా సాగుతున్నట్టు చెప్పారు. అలాగే జర్మన్ కంపెనీకి చెందిన పెప్పర్ మోషన్ ఎలక్ట్రికల్ బస్సులు, ట్రక్కుల కంపెనీ ఏర్పాటుకు భూమి చేశామని వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పుంగనూరును పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆయన ఎమ్మెల్యే అయితే చేపట్టనున్న పనులపై మనసులో మాటను సాక్షితో పంచుకున్నారు.

- జర్మన్ కంపెనీకి చెందిన పెప్పర్ మోషన్ ఎలక్ట్రికల్ బస్సులు, ట్రక్కుల కంపెనీ రెండేళ్లలో పూర్తవుతుంది. దీని ద్వారా సుమారు పది వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. ఇలాంటి కంపెనీలను మరిన్ని తీసుకువచ్చేలా ప్రణళికలు రూపొందించాం.
- చింతపండు కుటీర పరిశ్రమగా ఉందని, ఇందులో పని చేసే వారికి ప్రభుత్వ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.
- పుంగనూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు స్థానికంగానే ఉపాధి కల్పించేలా పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేశాం.
- మైనార్టీల కోసం ఉర్దూ కళాశాలను ఏర్పాటు చేస్తాం.
- పడమటి నియోజకవర్గాలైన పుంగనూరు, పలమనేరు, కుప్పం, మదనపల్లె, పీలేరుతో పాటు చంద్రగిరి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.
- నేతిగుట్లపల్లె, ఆవులపల్లె రిజర్వాయర్లలో సుమారు మూడున్నర టిఎంసీల నీటిని నిల్వ చేసి రైతులకు అందిస్తాం.
- సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం.
- వాటర్‌గ్రిడ్ పథకం కింద గండికోట రిజర్వాయర్ నుంచి పుంగనూరు నియోజవర్గానికి నీటిని తీసుకువచ్చేలా పైపులైన్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తాం.
- ఇంటింటికీ కొళాయిల ద్వారా మంచినీటిని అందిస్తాం.
- హంద్రీనీవా కాలువలను విస్తరించి, పలమనేరు మీదుగా కుప్పంకు నీటిని పుష్కలంగా అందించే కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేశాం.
- హంద్రీనీవా కాలువకు ఉప కాలువలు ఏర్పాటు చేసి చెరువులకు సాగునీరు అందిస్తాం.
- పుంగనూరు పట్టణంలో కౌండిన్య నదిలో మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటాం. ఇందు కోసం ప్రత్యేక కాలువలు నిర్మిస్తాం.



పుంగనూరు ముఖచిత్రం

బాబును నమ్మొద్దు





రోడ్‌షోకు పోటెత్తిన జనం (ఇన్‌సెట్) మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, పక్కన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- బాబు అధికారం కోసం ఎన్ని అబద్ధాలైనా మాట్లాడుతాడు
- మధును గెలిపించుకోండి .. మీతోనే ఉంటాడు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు

శ్రీకాళహస్తి: 'చంద్రబాబు నాయుడు మాటలు నమ్మొద్దు. ఆయన అధికారం కోసం ఎన్ని అబద్ధాలైనా మాట్లాడుతారు. 2014 ఎన్నికల్లో 600 హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదు. ఇక్కడ మధు లోకల్. మరోసారి గెలిపిస్తే కష్టసుఖాల్లో మీతోనే ఉంటాడు' అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి భేరివారి మండపం వరకు క్రేన్ల సాయంతో గజమాలలు వేసి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రా రెడ్డి ఘన స్వాగతం పలికారు. సభలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మోసగాడని అధికారం కోసం ఎన్ని అబద్ధాలు అయినా చెప్తాడని, ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ 600 నుంచి ఆరు హామీలకు వచ్చాడని ఎద్దేవా చేశారు. అధికారం ఇచ్చినపడు ప్రజాసేవ మరిచి అమరావతి పేరుతో తన వర్గానికి దోచిపెట్టారని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ దొంగలంతా ఒక్కటై సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దండెత్తారన్నారు. సంక్షేమ పథకాలు, సేవలను ఇంటి వద్దకే చేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.

మధును గెలిపించండి

స్థానికుడు, ఉత్సాహవంతుడు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని స్థానికులను మంత్రి పెద్దిరెడ్డి అభ్యర్థించారు. ఆయన్ను గెలిపిస్తే మీతోనే ఉంటాడని చెప్పారు. నియోజకవర్గంలో 25వేల ఇంటిస్థలాలు సాధించడంలో మధు పాత్ర కీలకమన్నారు. అలాగే తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి సౌమ్యుడు, విద్యావంతుడు అని, ఏం కావాలన్నా కేంద్రం నుంచి నిధులు సాధిస్తాడన్నారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా మధును, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 30 ఏళ్ల తన రాజకీయ జీవితంలో హైదరాబాద్‌లోనే ఎక్కువ సమయం గడిపారన్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు సుధీర్‌రెడ్డి కూడా అంతేనన్నారు. అతను గెలిచినా, ఓడినా శ్రీకాళహస్తిలో ఉండడని, అలాంటి వారికి ఓటు వేస్తే మీ ఓటు బూడిదలోపోసిన పన్నీరు అవుతుందన్నారు.

బీసీ ద్రోహి చంద్రబాబు

చంద్రబాబునాయుడు బీసీల ద్రోహి అని, అతని రాజకీయ జీవితమంతా బీసీల ఓట్లతోనే గెలిచాడని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. అత్యధిక సంఖ్యలో బీసీలున్న కుప్పంలోనూ ఇప్పుడు ఓ బీసీ అభ్యర్థిపైనే పోటీకి దిగుతున్నారని మండిపడ్డారు.

సుధీర్ నాన్‌లోకల్

బొజ్జల సుధీర్‌రెడ్డి నాన్‌లోకల్ అని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. ఆయనకు హైదరాబాద్, గోవాలో ఇళ్లు ఉన్నాయని, కానీ శ్రీకాళహస్తిలో లేదన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రి పదవి పోవడానికి ఇతనే ముఖ్యకారణమన్నారు. ఖర్జూరపు పండ్లు వారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చి 15 రోజులు ఉండి, మళ్లీ వెళ్లిపోతారని.. ఆ విధంగానే బొజ్జల సుధీర్‌రెడ్డి నాలుగున్నరేళ్లు హైదరాబాద్‌లో ఉండి ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చారని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి తాను సేవ చేశానని, బొజ్జల సుధీర్‌రెడ్డి వీరప్పన్ వ్యాపారం చేసుకున్నాడని మండిపడ్డారు. ఇలాంటి వారిని చూసే పుష్ప సినిమా తీశారన్నారు. శ్రీకాళహస్తిలో 30 ఏళ్లుగా శ్మశాన వాటిక లేదన్నారు. అలాగే తన సొంత ఊరిలోని ఆలయానికి కుటంభాభిషేకం చేయడానికి సుధీర్‌రెడ్డికి చేతులు రాలేదన్నారు. మంత్రి పెద్దిరెడ్డి దయతో కుప్పానికి నీళ్లిచ్చారని చెప్పారు. సమావేశంలో నాయకులు హేమభూషణ్‌రెడ్డి, వాసు నాయుడు, చందర్‌రాజు, కృష్ణయ్య, యుగంధర్, కిరణ్, జయదేవన్‌గిరి, జి.చంద్ర, కంఠా ఉదయ్, చిట్టి, శివ, కృష్ణ, శ్రీ నివాసులురెడ్డి, నాని, సుబ్రమణ్యం, మాతయ్య, గోరా, ఫజల్, ఫరీద్, బాషా, ప్రియ, రోజా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలికేందుకు వస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నేనే ఎంపీ అయితే..

మాటలు కాదు.. చేతల మనిషిని నేను

- పులికాట్ సరస్సులో పూడికతీత మా చలువే
- రైతులకు అండగా క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్
- రూ.500 కోట్లతో తిరుపతి బస్‌స్టేషన్, రూ.300 కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధి
- రూ.16 వేల కోట్లతో 742 కిలోమీటర్ల హైవే కనెక్టివిటీ రోడ్లు
- అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి
- సాక్షితో వైఎస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి



తిరుపతి సిటీ: "సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో మరోమారు తిరుపతి ఎంపీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరపున బరిలో దిగుతున్నా.. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఇప్పటివరకు తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టా.. మరోసారి ప్రజలు నన్ను ఎంపీగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా" అని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి అన్నారు. ఆయన ఎంపీ అయిన తరువాత చేపట్టిన అభివృద్ధి పనుల గురించి, వైఎస్సార్‌సీపీ పాలన గురించి సాక్షితో శుక్రవారం పలు విషయాలను పంచుకున్నారు. తాను మాటల మనిషిని కాదని.. చేతలతో చేసి చూపించే మనిషి అని అన్నారు.

రైతులకు అండగా ..

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని తూర్పు మండలాల్లో వరి పండించే రైతుల కోసం క్రిబ్కోగ్రాస్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వ సముద్ర ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అనే రెండు బయో ఇథనాల్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. నూకలు, తడిచిన ధాన్యం, జొన్నలు వంటి ముడి పదార్థాలను ఉపయోగించి పశుదాణాను తయారు చేసే పరిశ్రమల ద్వారా 500 మందికి నేరుగా, 1000 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

పులికాట్ సరస్సు పూడికతీతకు ఆమోదం

దశాబ్దాల కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పులికాట్ సరస్సులో పూడికతీత పనుల అనుమతులను పట్టుబట్టి సాధించాం. సుమారు 25 వేల మంది సరస్సు పరిసర ప్రాంతాల్లో నివసించేవారికి, మత్స్యకారులకు సీఎం జగన్ అండగా నిలిచారు. 500 ఫిషింగ్ బోట్లు నిలుపుకోవడానికి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం.

తిరుపతి రైల్వేస్టేషన్, బస్టాండ్‌ల అభివృద్ధి..

దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్న తిరుపతి రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను జగనన్న ఆదేశాలతో కేంద్రం నుంచి సుమారు రూ.300కోట్ల నిధులతో ప్రారంభించాం. అలాగే తిరుపతి బస్‌స్టేషన్‌ను రూ.500 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం టెండర్ స్టేజ్‌లో ఉంది.

రూ.16 వేల కోట్లతో కనెక్టివిటీ రోడ్లు

తిరుపతి పార్లమెంట్ పరిధిలో హైవే కనెక్టివిటీ రోడ్లను దాదాపు 742 కి.మీ. నిర్మించేందుకు దాదాపు రూ.16 వేల కోట్లు నిధులు రాబట్టాం. తిరుపతి జిల్లాలో ఇప్పటికే తిరుపతి-చిత్తూరు రహదారి పూర్తి కాగా, రేణిగుంట-నాయుడుపేట రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి.

కేంద్రీయ విద్యాలయం అప్‌గ్రేడ్

వెంకటగిరి కేంద్రీయ విద్యాలయాన్ని అప్‌గ్రేడ్ చేసేందుకు కేంద్రప్రభుత్వంతో పలుమార్లు సంప్రదింపులు జరిపి అనుమతులు తెచ్చాం. దీంతో అక్కడ ఏటా సుమారు 100మంది విద్యార్థులు ప్లస్-2 చదువుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు కృషి

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో ఏడాదికి సుమారు 1000మంది నిరుద్యోగ యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాభివృద్ధిపై ఉత్తమ శిక్షణ ఇచ్చి వీలు ఉంటుంది. పద్మావతి మహిళా వర్సిటీలో కేలో ఇండియా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు, పలు ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వ నిధులు తీసుకువచ్చాం.